# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట


# గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కండి

### నూతనంగా ఎన్నికైన సర్పంచులను సన్మానించిన రాష్ట్ర మంత్రి, డాక్టర్ వాకిటి శ్రీహరి



సర్పంచులను సన్మానిస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి

**అమరచింత డిసెంబర్ 16,ప్రభాతవార్త:** గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖమంత్రి,డాక్టర్ వాకిటి శ్రీహరి కోరారు.మంగళవారం మక్తల్‌లో మంత్రి క్యాంపస్‌లో అమరచింత మండలానికి సంబంధించిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను రాష్ట్ర మంత్రివర్యులు, డాక్టర్ వాకిటి శ్రీహరి నూతన సర్పంచులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అలాగే నూతనంగా ఎన్నికైన ఆయా గ్రామాల సర్పంచులు రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం నూతనంగా విజయం సాధించిన సర్పంచులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని ఆయన సర్పంచులకు హామీ ఇచ్చారు. పార్టీలకతీతంగా గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలని ఆయన సర్పంచులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నందిమల్ల గ్రామ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, ఈర్లదిన్నె గ్రామ సర్పంచ్ చుక్క వెంకటమ్మ, మిట్ట నందిమల్ల సర్పంచ్ వడ్డె శ్రీనివాసులు, చిట్టి రెడ్డి పల్లె సర్పంచ్ రామేశ్వరమ్మ,చిన్నకడుమూర్ గ్రామ సర్పంచ్ శివకుమార్, ఆర్ ఆర్ సెంటర్ గ్రామ సర్పంచ్ విజయభారతి, ధర్మపురి గ్రామ సర్పంచ్ దాసరి సావిత్రమ్మ, కొంకన్ వానిపల్లె గ్రామ సర్పంచ్ గొల్ల మన్నెమ్మ తోపాటు కాంగ్రెస్ పార్టీ అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి, అమరచింత కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, మాజీ ఎంపిటిసి తిరుమలేష్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు రాకేష్ గౌడ్, నరేష్, వీరేష్ గౌడ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఇన్నోవేషన్ కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్

## ఇన్నోవేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల టౌన్ ,డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమం ద్వారా ప్రతిభ ఉన్న యువత,ఆవిష్కర్తలు,స్టార్టప్‌లకు సమాన అవకాశాలు అందిస్తుందని, అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ సూచించారు.మంగళవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ ) తెలంగాణలోని ఆవిష్కర్తలను, యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమం డిసెంబర్ 20,2025శుక్రవారం ఉదయం 10గంటలకునుండి సాయంత్రం 4గంటలవరకు మహబూబ్‌నగర్ ఐటీ టవర్‌లో నిర్వహించబడనుందని తెలిపారు.రాష్ట్రంలో ప్రతిభకు సమాన అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,ఆ దిశగా ఇన్నోవేషన్ పంచాయత్ ఒక ప్రభావవంతమైన వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవడానికి ఫార్మ్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆవిష్కరణలపై నిపుణుల నుంచి ప్రత్యక్ష సలహాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నాగేంద్రం,జిల్లా విద్యా శాఖ అధికారి విజయ లక్ష్మి,జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక,డీపీఓ శ్రీకాంత్, నోడల్ అధికారి రమేష్ బాబు, ఈ.డి.యం. శివ, ఇన్నోవేషన్ సెల్ ప్రోగ్రామ్ లీడ్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై ఆందోళన చేపట్టిన అప్పంపల్లి గ్రామస్తులు

## న్యాయం చేయాలంటూ ధర్నా

### రోడ్డు ప్రమాదంలో మృతిపై అప్పంపల్లి వాసుల ఆగ్రహం

### రోడ్డుపై బైఠాయించి బాధితుల నిరసన

### న్యాయం చేస్తామని ఎస్ఐ హామీతో విరమణ

**చిన్న చింతకుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్ద వడ్డేమాన్ గ్రామ సమీపంలో గల ప్రధాన రహదారిపై కౌకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన తెలుగు మధు( 35) నెల్లికొండి గ్రామం నుంచి బైకుపై వస్తుండగా ఎదురుగా గరుడ పెస్టిసైడ్ కంపెనీకి చెందిన బొలెరో వాహనం ఢీకొట్టడంతో తలకు రక్త గాయాలు కాగా అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. రోడ్డు ప్రమాద ఘటన తెలియగానే మృతుని భార్య, బంధువులు గ్రామస్తులు తరలివచ్చి ఆందోళనకు దిగారు. ఇద్దరు సిఐలు, స్థానిక ఎస్సై ఆందోళనకారులకు బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. రోడ్డు ప్రమాదానికి కారణమైన నేరస్థున్ని పట్టుకొని వదిలేసారని మంగళవారం మృతుని భార్య పిల్లలు, కుటుంబ సభ్యులతో పాటు అప్పంపల్లి గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ముందు పెద్ద ఎత్తున ఆత్మకూరు, దేవరకద్ర ప్రధాన రహదారిపై బైటాయించి ధర్నా చేపట్టారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకూ ఆందోళన విరమించేది లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో పోలీస్ స్టేషన్ ముట్టడికి దిగారు. నిరుపేద కుటుంబమైన మృతునికి కుటుంబాన్ని గరుడ పెస్టిసైడ్ కంపెనీ ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సుమారు మూడు గంటల పైగా ధర్నా కొనసాగడంతో పలు వాహనాలను నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎస్సై కృష్ణ ఓబుల్ రెడ్డి ఆందోళన చేపడుతున్న వారి వద్దకు వెళ్లి ఎన్నికలు పూర్తయిన వెంటనే నేరస్తుని తీసుకొస్తామని కంపెనీ నుంచి బాధితుడిని –మిగతా3లో..

### శాంతియుత ఎన్నికల నిర్వహణకు

# పటిష్ట భద్రత



గ్రామ ప్రజలతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ



పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎస్పీ డి. జానకి

### మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై

### సమస్యాత్మక గ్రామాలలో జిల్లా ఎస్పీ డి. జానకి విస్తృత పరిశీలన

### ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**జడ్చర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బుధవారం జరగనున్న మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి బాలానగర్ మండలం కేతిరెడ్డిపల్లి, జడ్చర్ల మండలంలోని నసుర్లాబాద్ గ్రామాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంగళవారం సందర్శించి ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి అవసరమైన సూచనలు జారీ చేశారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడిన జిల్లా ఎస్పీ ప్రతి ఓటరు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో ఏవైనా సమస్యలు, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకునే అవకాశం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా పికెటింగ్, మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్సులు ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్, బాలానగర్ ఎస్సై లెనిన్‌తో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరుకోవాలి

### - మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి

### - డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ల సందర్శన

### - పోలింగ్ సామగ్రి పంపిణీపై పర్యవేక్షణ



డిస్ట్రిబ్యూషన్ కేంద్రానలు పరిశీలిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్, జడ్చర్ల,బాలానగర్, అడ్డాకుల, డిసెంబర్16,ప్రభాతవార్త:**మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న మండలాల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను మంగళవారం సందర్శించి పోలింగ్ సామగ్రి పంపిణీని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ విజయేందిర బోయి పర్యవేక్షించారు.జిల్లాలో మూడవవిడత పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి బాలానగర్,జడ్చర్ల, అడ్డాకుల, భూత్పూర్,మూసాపేట్,మండలాల్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు.పోలింగ్ సామగ్రిపంపిణీ విధానం, రవాణా ఏర్పాట్లు,తదితర అంశాలను ఆమె సమీక్షించారు.బాలానగర్‌మండల కేంద్రంలోని ప్రభుత్వజూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్‌సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు.జోన్‌వారిగా,రూట్ వారిగా కౌంటర్లు ఏర్పాటు చేశారా, పోలింగ్ సిబ్బంది రిసెప్షన్‌కు ప్రత్యేక కౌంటర్లు ఉన్నాయా, పీఓలు, ఓపీఓల హాజరు, రిపోర్ట్ చేసిన సమయం సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జడ్చర్ల మండల కేంద్రంలోని బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ డి.జానకి,అదనపుకలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి టైటస్ పాల్ తదితరులు పాల్గొన్నారు. అక్కడ పోలింగ్ సామగ్రి పంపిణీ ఏర్పాట్లను సవివరంగా పరిశీలించారు.తదుపరి అడ్డాకుల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. భూత్పూర్, మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి వేణుగోపాల్‌తో కలిసి పరిశీలించారు. మూసాపేట మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. రూట్ వారిగా పోలింగ్ సిబ్బందిని తరలించేందుకు తగిన సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేశారా అనే విషయాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల సిబ్బందికి పలు సూచనలు చేశారు. రూట్ వారిగా బస్సులు ఏర్పాటు చేసి ఆయా పోలింగ్ కేంద్రాలకు సమయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పీఓలు పోలింగ్ సామగ్రి స్వీకరించే సమయంలో అందిన మెటీరియల్ చెక్ లిస్ట్ ప్రకారం చెక్ చేసుకోవాలని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి సరిచేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా బ్యాలెట్ బాక్సులు సరిగా పనిచేస్తున్నాయా లేదా పరీక్షించుకోవాలని, బ్యాలెట్ పేపర్లపై ఉన్న గుర్తులను ఫారం9లోని పోటీ అభ్యర్థుల వివరాలతో సరిపోల్చుకోవాలని సూచించారు. చిన్న తప్పిదం జరిగినా దానికి పీఓ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సామగ్రి స్వీకరించిన అనంతరం పి. ఓ.లు, ఓ.పి ఓ లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని నేడు పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారులు ఎం.పి.డి. ఓ,తహాశీల్దార్లు, ఎం.ఈ.ఓ.లుతదితరులు ఉన్నారు.





హాజరైన పోలీసులు

(ఇన్‌సెట్లో)

సూచనలు చేస్తున్న ఎస్పీ జానకీ

### 212 పోలింగ్ కేంద్రాల్లో

# 1249 పోలీసులు

### - మూడో విడుత ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

### - జడ్చర్లలో ఎస్పీ జానకీ బ్రీఫింగ్

**జడ్చర్ల, డిసెంబర్16,ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బుధవారం జరగనున్న గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం జడ్చర్ల మండల కేంద్రంలో డా.బీఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్నికల బందోబస్తు విధులకు హాజరైన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ డి. జానకి సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల విధుల్లో పాటించాల్సిన చేయవలసి నవి–చేయకూడనివి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులు లేకుండా ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా –మిగతా4లో..




నూతన సర్పంచ్‌లను సన్మానించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### విద్య, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి : ఎమ్మెల్యే యెన్నం

### నూతన సర్పంచులకు సన్మానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 16 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలానికి చెందిన అత్యకుంట తాండా గ్రామ సర్పంచ్ జర్పుల లక్ష్మణ్, టంకర గ్రామాల సర్పంచ్ మెండె లక్ష్మి ్మ అచ్చెన్నలు మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతనంగా ఎన్నికైన సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలవిశ్వాసంతో పదవులు పొందిన సర్పంచ్‌లు ఆ విశ్వాసాన్ని అభివృద్ధి రూపంలోకి మార్చాల్సిన బాధ్యత ఎంతో గొప్పదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే పరమావధిగా తీసుకొని విద్య, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, ఆరోగ్యం వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన –మిగతా3లో..



ఎన్నికల సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్

## చివరి దశ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించండి

### - అచ్చంపేట ఎన్నికల పంపిణీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ సామగ్రి పంపిణీ

### - భద్రత ఏర్పాట్ల సమీక్ష, రవాణా మరియు మైక్రో అబ్జర్వర్లకు సూచనలు

### - నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,డిసెంబర్16 ప్రభాతవార్త:**అచ్చంపేట మండల కేంద్రంలోని బర్కతుల్ల ఫంక్షన్ హాల్లో మంగళవారం మూడోవ విడత ఎన్నికల సిబ్బందికి సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ఆయన పరిశీలించి, సామగ్రి పంపిణీ ప్రక్రియ సక్రమంగా సాగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో కావాల్సిన సామాగ్రిని పోలింగ్ కేంద్రం వారిగా వేరు చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు –మిగతా4లో..

# కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్న ఇండిపెండెంట్ సర్పంచులు

### రాజాపూర్, నవాబుపేట, మిడ్జిల్ నుంచి భారీగా చేరికలు

### పార్టీలోకి 6 మంది సర్పంచులతో సహా డిప్యుటీలు, వార్డు మెంబర్లు

### నియోజకవర్గంలో కొనసాగనున్న చేరికల పరంపర

### కొత్తగా గెలిచిన సర్పంచులను పార్టీలో చేరాలని ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

### కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్న అనిరుధ్ రెడ్డి



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కొత్త సర్పంచులు, డిప్యుటీలు, వార్డు మెంబర్లు

**జడ్చర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త :** జడ్చర్ల నియోజకవర్గంలో ఇండిపెండెంట్ (స్వతంత్ర్య) అభ్యర్థులుగా బరిలో నిలబడి సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ లోకి క్యూ కడుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నాయకత్వంలోనే తమ గ్రామాలను అభివృద్ధి చేసుకుంటామని ముందుకు వస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మంగళవారం రాజాపూర్, నవాబుపేట, మిడ్జిల్ మండలాలకు చెందిన పలువురు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీలోకి చేరగా అనిరుధ్ రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. రాజాపూర్ మండలంలోని చెన్నవెల్లి, కల్లేపల్లి, నవాబుపేట మండలంలోని లింబ్యా తాండ, కొల్లగుట్ట తాండ, మిడ్జిల్ మండలంలోని వెలుగొమ్ముల గ్రామాల నుంచి ఈ చేరికలు భారీగా జరిగాయి. రాజాపూర్ మండలంలోని చెన్నవెల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ పానుగంటి యాదగిరి, డిప్యుటీ సర్పంచ్ భార్గవి శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు పానుగంటి శంకర్ స్వామి, పిట్టెల శివ కుమార్,రాయగడ మణెమ్మ, తిరుపతి రెడ్డి, కే.రమ్యా రెడ్డి, ఆర్.శేఖర్ రెడ్డి, శివలీల ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. అలాగే కల్లేపల్లి సర్పంచ్ కాట్రావత్ చందర్, ఉప సర్పంచ్ కుమ్మరి శేఖర్, వార్డు సభ్యులు కాట్రావత్ సుశీలా జానీసింగ్, సీహెచ్ చిన్న, జటావత్ తిరుపతి, కావలి రోజా, నేనావత్ మాధవి, పలుగుగుట్ట తాండా సర్పంచ్ శంకర్ బాబు, కూడా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.అలాగే నవాబుపేట మండలంలోని వెంకటేశ్వర తాండ సర్పంచ్ లింబ్యానాయక్,కొల్లగుట్ట తాండ ఉప సర్పంచ్ రవి అనిరుద్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.తమ గ్రామాల సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించి వాటిని పరిష్కరించడానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాల్సిందిగా ఎమ్మెల్యేకు విజప్తి చేయడంతో వెంకటేశ్వర తాండ అభివృద్ధికి రూ.25 లక్షలు, కొల్లగుట్ట తాండ అభివృద్ధి కి రూ.20లక్షలు చొప్పున మంజూరు చేస్తామని అనిరుధ్ రెడ్డి వారికి హామీ ఇచ్చారు.మిడ్జిల్‌మండలం వెలుగొమ్ముల గ్రామసర్పంచ్ సువర్ణ గోవర్ధన్ రెడ్డి,మంగళగడ్డ తాండా సర్పంచ్ చందు నాయక్, ఉప సర్పంచ్ జటావత్ శీనునాయక్ కూడా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తగా పార్టీలోకి చేరుతున్న సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కూడా హాజరయ్యారు.

**పార్టీలో చేరండి ... గ్రామాలు అభివృద్ధి చేసుకుందాం:**

కాగా ప్రస్తుతంపార్టీలో చేరిన వాళ్లేకాకుండా ఇంకా రాజాపూర్, నవాబుపేట, మిడ్జిల్, ఊర్కొండ మండలాల్లో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలుపొందిన పలువురు సర్పంచ్‌లు,వార్డుమెంబర్లు కూడా తమకు టచ్‌లో ఉన్నారని, కాంగ్రెస్‌పార్టీలోకి ఈ చేరికల పరంపర కొనసాగుతుందని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేసారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయనే సత్యాన్ని ప్రజలు గుర్తించారని అభిప్రాయపడ్డారు. కొత్తగా సర్పంచులుగా గెలిచిన వారు కాంగ్రెస్ పార్టీలోకి చేరాలని ఆహ్వానించారు. రాజకీయాల కంటే అభివృద్ధికి తాను ప్రాధాన్యత ఇస్తానని పార్టీలోకి చేరే వారిని మన:స్ఫూర్తిగా ఆహ్వానిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరి గ్రామాలను అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు.

## నేడే పోలింగ్



**సహాయ జిల్లా ఎన్నికల అధికారి వరుణ్ తేజ**

**ఉప్పునుంతల, డిసెంబరు 16 (ప్రభాతవార్త):** 3వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నేడు బుధవారం మండలంలో పోలింగ్ ప్రక్రియ ఉదయం 7 గంటల నుంచి ఒంటి గంట కొనసాగనున్నట్లు సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపిడిఒ వరుణ్ తేజ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతాయని వివరించారు. మండలంలో 27 గ్రామపంచాయతీ లు,222 వార్డు లకు సూర్య తండా సర్పంచ్,24 వార్డులు ఏకగ్రీవం కాగా మిగిలిన 26 గ్రామ పంచాయతీలకు,198 వార్డులకు నేడు బుధవారం ఎన్నికలు జరగనున్నట్లు ఆయన వివరించారు. 26 గ్రామ పంచాయతీలకు 74 మంది సర్పంచ్ అభ్యర్థులు గా ,198 వార్డులకు 457 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం ఓటర్లు 30 వేల 876 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు ఆయన వివరించారు. వీరిలో పురుషులు 15,171 మంది, మహిళలు 15,705 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని సహాయ జిల్లా ఎన్నికల అధికారి, ఎంపిడిఒ వరుణ్ తేజ పేర్కొన్నారు.

## చివరి విడత ఎన్నికలకు పటిష్టమైన పోలీసు భద్రత

**పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి రక్షణ, 163 బిఎన్ఎస్ఎస్ అమలు**

**అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కఠిన పర్యవేక్షణ : జిల్లా ఎస్పీ**



**వనపర్తి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ చివరి ఘట్టం మూడవ విడత ఎన్నికలు జిల్లాలో పూర్తిగా ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసుశాఖ అత్యంత పటిష్ట మైన భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ సునీత రెడ్డి తెలిపారు. మొదటి, రెండవ విడతల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, అప్రమత్త ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో మూడవ విడతలో పెబ్బేర్, పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి, శ్రీరంగాపూర్, మండ లాలలో మొత్తం 87 గ్రామపంచాయతీలకు గాను 06 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మిగిత మొత్తం 81 గ్రామపంచాయతీలకు పోలీసు అధికారులు 1300 మంది పోలీసు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించి ఎన్నికల విజయానికి తోడ్పడాలని కోరారు. శాంతియుత ఎన్నికలు భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, బాణాసంచాకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు.

## ప్రజల్లో కుష్టు వ్యాధి పట్ల అవగాహన కల్పించాలి

**కుష్టు వ్యాధి నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలి**

**జిల్లా వైద్యాధికారి డా. సాయినాథ్ రెడ్డి**



మాట్లాడుతున్న జిల్లా వైద్య అధికారి

**వనపర్తి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 వ తేదీ నుండి 31 వరకు కుష్టు వ్యాది గ్రస్తుల గుర్తింపు ఉద్యమం 2025 కార్యక్రమం గురించి జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆరోగ్య పర్యవేక్షకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సాయినాథ్ రెడ్డి మాట్లాడారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి స్పర్శలేని ఎర్రని రాగి రంగు మచ్చలు మొద్దుబారిన కాలు చేతుల తిమ్మిరి లక్షణాలు ఉన్నట్లయితే కుష్టు వ్యాధిగా అనుమానించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్ల దగ్గరకు తీసుకురావాలని, ప్రజల్లో కుష్టు వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాల నిర్వహిం చి,కుష్టురోగం బహుళ ఔషధ చికిత్సతో పూర్తిగా నయమవుతుందని తెలిపారు. ఈ వ్యాధికి మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని జిల్లాను కుష్టు వ్యాధి నిర్మూలన జిల్లాగా మార్చా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప పారామెడికల్ అధికారులు కృష్ణయ్య, సంజీవ్ జిల్లా ఆరోగ్య పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఫలితాలపై అధిష్టానం ఆలోచించాలి.!




మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ రాములు

**బిజినేపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** మండలంలో సర్పంచ్ ఫలితాలపై కాంగ్రెస్ అధిష్టానం ఆలోచించాలని మాజీ ఎంపీపీ ఎద్దుల రాములు కోరారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో వెన్నుపోటు దారులు దొంగలను గుర్తించి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో తన భార్య రాములమ్మ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ స్థానానికి పోటీ చేస్తే వెంట ఉండి వెన్నుపోటు పొడిచారని ఆవేదన వెలిబుచ్చారు. తాము ఓటమి పాలైన పార్టీ భవిష్యత్తును గుర్తించి అధిష్టానం సర్పంచ్ స్థానాల్లో ఓటమికి కారకులను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వెన్నుపోటు దారులను ప్రోత్సహిస్తే పార్టీకి భవిష్యత్తు లేదని, ఇప్పటికైనా ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీలో ప్రక్షాళన చేపట్టాల్సిన అవసరం ఉందని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రాములమ్మ పాల్గొన్నారు.

## నూతన సర్పంచులు ప్రజా మన్ననలు పొందాలి

**నూతన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



నూతన సర్పంచ్ ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

**చిన్న చింతకుంట, డిసెంబరు 16 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు నూతన సర్పంచులుగా ఎన్నికైనందుకు మంగళవారం దమగ్నాపూర్‌లోని తన స్వగృహంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో 12 చోట్ల కాంగ్రెస్ మద్దతుదారులు నూతన సర్పంచులుగా ఎన్నికైన వారిని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొనాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందని గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**ప్రజా ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు షేక్ జహంగీర్**



కాలనీలో రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

**వనపర్తి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** వనపర్తి మున్సిపాలిటీ బసవన్న గడ్డ 31 వార్డు సమస్యలకు నిలయంగా మారిందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు షేక్ జహంగీర్ పేర్కొన్నారు. కాలనీలో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయిందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. కాలనీలో చెత్తాచెదారాన్ని తొలగించాలని అడిగితే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు చెప్పాలని అంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. బసవన్న గడ్డలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు శ్రమదాన కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్యాన్ని తొలగిస్తామని తెలిపారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సజావుగా ఏర్పాట్లు పూర్తి

- ఉదయం 7 నుంచి ఒంటిగంట వరకు పోలింగ్
- ఓట్ల లెక్కింపు సమయం మధ్యాహ్నం 2 గం. నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభం,
- మొత్తం సర్పంచ్ స్థానాలు : 158, గ్రామపంచాయతీలకు గాను,1364, వార్డులు
- అమ్రాబాద్ మండలంలో ఐదు గ్రామపంచాయతీలకు, చారకొండ మండలంలో ఒక గ్రామ పంచాయతీకి నామినేషన్లు దాఖలు కాలేదు
- 134 పంచాయతీల్లో ఎన్నికలకు సర్వం సిద్ధం
- ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ స్థానాలు 18
- నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్



నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 16 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లాలో 3వ విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా 3వ విడత ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయి సంసిద్ధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మంగళవారం నాగర్‌కర్నూల్ ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో చివరి 3వ విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా 3వ విడత ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పరంగా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 3వ విడత ఎన్నికల కోసం 3629 పిఒలు, ఓపిఒలు పాటు వివిధ రకాల బాధ్యతలతో 6 వేల మంది పైగా ఎన్నికల అధికారులు 3వ విడత ఎన్నికల్లో వివిధ హోదాల్లో నిధులు విధుల్లో పాల్గొంటున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో చివరి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో 158 గ్రామ పంచాయతీలు ఉండగా, అమ్రాబాద్ మండలంలో 5 గ్రామపంచాయతీలకు, చారకొండ మండలంలో ఒక గ్రామ పంచాయతీకి, మొత్తం 6 సర్పంచ్ స్థానాలకు నామినేషన్ల దాఖలు కాలేదని, 18 గ్రామ పంచాయతీలు సర్పంచులు ఏకగ్రీవమయ్యాయని, మిగిలిన 134 గ్రామ పంచాయతీలకు గాను 414 మంది సర్పంచ్ అభ్యర్థులుగా పోటీలో ఉన్నారన్నారు. మూడు విడుతల ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది కేటాయింపు ప్రక్రియను పూర్తి చేసామని, ప్రిసైడింగ్ అధికారులకు, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు ముదు విడుతలలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సీటింగ్ ఏర్పాట్లు, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్‌మెంట్ వంటివి నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 1364 వార్డులకు గాను, అమ్రాబాద్‌లో 40 వార్డులకు, చారకొండలో 8 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదని, 252 వార్డులు ఏకగ్రీవమయ్యాయని, ఎన్నికలు జరిగే 1064 వార్డులకు గాను 2707 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని, ఆయా అభ్యర్థులకు ఎన్నికలు జరగనున్నట్లు తెలియజేశారు. అచ్చంపేట, అమ్రాబాద్, బల్మూర్, చారకొండ, లింగాల, పదార, ఉప్పునుతల 7 మండలాల్లో 1,064 పోలింగ్ కేంద్రాలకు, 3629 పిఒలు, ఓపిఒలతో పాటు 134 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు. 3వ విడతలు జరిగే ఎన్నికల్లో 1,00 249మంది పురుష ఓటర్లు, 1,01,184 మంది మహిళా ఓటర్లు, ఇతరులు 4 ,మంది మొత్తం 2,01,437 మంది ఓటర్లు రేపు బుధవారం ఏడు మండలాల్లో జరిగే మూడోవ విడతలో జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. చివరి 3వ విడత లో జరిగే ఎన్నికలకు 21 మంది మైక్రో అబ్జర్వర్లతో పాటు 23 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ప్రక్రియను చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. జిల్లాలో జరిగే చివరి దశ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని వివరిస్తూ, పోటీచేస్తున్న అభ్యర్థులతో ఇప్పటికే ప్రత్యేక సమావేశాలు నిర్వహించామని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో కొనసాగి పోలింగ్ ప్రక్రియలను జిల్లా కలెక్టరేట్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో నేరుగా వీక్షించేలా కమాండ్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి
- జనరల్ స్థానాల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్
- డిసిసి అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్, డిసెంబర్ 16,ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు విడతల సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి ఫలితాలు వచ్చాయని అన్నారు. ఎన్నికల్లో ప్రజలు ఆదరించడంతో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అధిక సంఖ్యలో గెలుపొందినట్లు తెలిపారు. మూడో విడత ఎన్నికల్లో కూడా గ్రామాల అభివృద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా నిలిచి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఎవరి జనాభా ఎంతనో వారికి అంతస్థాయిలో వాటా ఉండాలన్న రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే అమలుచేయలేదన్నారు. పార్టీ పరంగా జనరల్ సీట్లలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. జనరల్ సీట్లలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అవకాశం ఇవ్వగా చాలా మంది గెలుపొందినట్లు తెలిపారు. గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అఖ్తర్ మాట్లాడుతూ బీహార్లో ఆయూష్ సర్టిఫికెట్ల పంపిణీలో సీఎం నితిష్ కుమార్ ఓ ముస్లిం మహిళ హిజాబ్ ను తీసివేయడానికి ప్రయత్నించడం సరికాదన్నారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలా చేయడం సమంజసం కాదని, ముస్లింల మనోభావాలు దెబ్బతీశారని ఆరోపించారు. వెంటనే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నితీష్ కుమార్ చేసిన చర్యపై దేశంలోని ప్రజాస్వామికవాదులు. మేధావులు తీవ్రంగా ఖండించాలని కోరారు. సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు సీజే బెనహర్, అజ్మత్ ఆలీ, రాములు యాదవ్, బాలస్వామి, కంచిమి లక్ష్మణ్, ప్రవీణ్ కుమార్, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**నూతనంగా గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే**



సర్పంచ్‌లకు సన్మానిస్తున్న ఎమ్మెల్యే మధుసుదన్‌రెడ్డి

**దేవరకద్ర, డిసెంబరు 16 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే, ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలే దానికి నిదర్శనమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయం దమగ్నాపూర్ లో నూతనంగా గెలిచిన కౌకుంట్ల మండల కాంగ్రెస్ సర్పంచ్ లు కౌకుంట్ల మండలం నరేష్ కుమార్, పేరూర్ సర్పంచ్ శృతి అరవింద్ రెడ్డి, వెంకంపల్లి ఆల సంప్రీతి రామ్ రెడ్డి, పుట్టపల్లి సర్పంచ్ చెన్నకేశవులు, ముచ్చింతల సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, ఇస్రంపల్లి గొల్ల కృష్ణయ్య, రేకులంపల్లి కాంతు రెడ్డి, వెంకటగిరి లక్ష్మణ్, ఉప సర్పంచ్‌లకు,వార్డ్ మెంబర్లకు ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలియజేసి, శాలువతో ఘనంగా సన్మానించారు. తదనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ రెండు విడతల్లో జరిగిన ఎన్నికల్లో 80 శాతం సర్పంచ్‌లను గెలిపించి, కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఎన్నికల ఫలితాలే రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో పునరావృతం అవుతాయని, రాష్ట్రంలో మరోసారి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. దేవరకద్ర నియోజకవర్గ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారన్నారు. మూడో విడత ఎన్నికలు జరుగుతున్న భూత్పూర్, మూసాపేట్, అడ్డాకుల, మండలాలలో సైతం కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున సర్పంచులను గెలిపించుకుంటుందని తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, కష్టపడి పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా న్యాయబద్ధంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్**



రికార్డుల ను పరిశీలిస్తున్న ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**ఉప్పునుంతల,డిసెంబరు 16 ప్రభాతవార్త :** ముడో విడత గ్రామపంచాయతీ గ్రామాలలో ఎన్నికలు ప్రశాంతంగా, శాంతి యుతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ పోలీసులకు సూచించారు.మంగళవారం జిల్లా ఎస్పీ ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలని, శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మండలంలోని మర్రి పల్లి గ్రామంలో పోలీసులు కవాత్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలిసు స్టేషన్ లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు కల్పించామని ఎస్పీ వివరించారు. 3 వ విడతలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లొకేషన్స్ గుర్తించి క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని ,సిసి కెమెరా ద్వారా నిరంతరం పర్యవేకిస్తామని ఎస్పీ వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ నాగర్ కర్నూల్ జిల్లా అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లుతో పాటు అచ్చంపేట పోలీస్ డివిజన్ అధికారి పల్లె శ్రీనివాసులు, అచ్చంపేట సీఐ నాగరాజు, ఎస్సై వెంకట్ రెడ్డిలు ఉన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే యోచనలో కేంద్ర ప్రభుత్వం కుట్ర

**అమరచింత డిసెంబర్ 16, ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడానికి కుట్ర పండుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, అజయ్ అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో వలసల నివారణ కోసం 2005లో వామపక్షాల పోరాట ఫలితంగా యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని పార్లమెంటులో ఆమోదించి పథకాన్ని అమలు చేశారని ఆయన గుర్తు చేశారు. అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 నిధులు భరించాలని కొత్త నిబంధన అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని ఆయన తెలిపారు. దేశంలో కేంద్ర పాలిత ప్రాంతాలలో అసెంబ్లీ లేని ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం 100 భరిస్తుందని ఆయన అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పచ్చర్ల ఉపసర్పంచ్‌కు సన్మానం

**ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్**

**మాజీ శాసనసభ్యులు ఎస్ఏ సంపత్ కుమార్**



ఉపసర్పంచ్ దావీద్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**వడ్డేపల్లి, డిసెంబరు 16 ప్రభాతవార్త:** రాజోలి మండలం పచ్చర్ల గ్రామపంచాయతీ ఎన్నికల వార్డు మెంబర్ ఫలితాలు వెలువడిన వేళ 1వ వార్డ్ అభ్యర్థి ఆర్ దావీద్ గౌను గుర్తుపై అఖండ విజయం సాధించిన సందర్భంగా శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో పచ్చర్ల ఉపసర్పంచ్ ఆర్ దావీదును అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ ఎస్ ఏ సంపత్ కుమార్ సన్మానించారు. అదేవిధంగా 1వ వార్డు ఓటర్ మహనీయులకు కృతజ్ఞతలు తెలిపారు. పచ్చర్ల ఉప సర్పంచ్ దావీదు నాపై నమ్మకం ఉంచి నాతో పాటు ఎన్నికైన వార్డు మెంబర్లు నన్ను ఏకగ్రీవంగా ఉప సర్పంచ్ పదవి కి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు అని అన్నారు.

## నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ



పేదలకు దుప్పట్లు అందజేస్తున్న డా. గీత విశ్వనాథ్

**నారాయణపేట,డిసెంబరు 16 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ హనుమాన్ దేవాలయం దగ్గర పేదలకు సహాయం చేయాలనే సంకల్పంతో చలికాలం సందర్భంగా ఎలాంటి ఉపాధి లేని నిరుపేదలకు మానవతా దృక్పథంతో గీత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. గీతవిశ్వనాథ్ ఆధ్వర్యంలో 30మంది పేదలకు ఉలన్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.గీత విశ్వనాథ్ మాట్లాడుతూ సమాజంలోని పేదలకు తమవంతు సహకారం అందించడం పుణ్యసార్థకమని తెలిపారు. అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈకార్యక్రమంలో హనుమాన్ దేవాలయ అర్చకులు శరణప్ప చారి, అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య, సచిన్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి మండలంలో 38,389 మంది ఓటర్లు

**26 పంచాయతీలు, 208 వార్డులకు ఎన్నికలు**


**ఇటిక్యాల డిసెంబర్ 16, ప్రభాతవార్త:** ఉమ్మడి ఇటిక్యాల మండలంలో 29 గ్రామపంచాయతీలు ఉండగా ఇప్పటికే 3 పంచాయతీలు. 66 వార్డు మెంబర్లు ఏకగ్రీవమయ్యాయి.3వవిడత సర్పంచ్. వార్డ్ మెంబర్లకు బుధవారం ఎన్నికలు జరుగుతుండగా ఉమ్మడిమండలంలో 38వేల389మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో ఇటిక్యాల మండలంలో 17,011 మంది ఓటర్లు. కొత్త ఎరవల్లి మండలంలో 21,378 మంది ఓటర్లు ఉన్నారు. బుధవారం జరిగే ఎన్నికలు ఇటిక్యాల మండలంలో 12 గ్రామ పంచాయతీలు. ఎర్రవల్లి మండలంలో 14 గ్రామపంచాయతీలలో సర్పంచ్. వార్డు మెంబర్లకు ఎన్నికలు నిర్వహిస్తుండగా, ఇటిక్యాల మండలంలో 87 వార్డులు. ఎర్రవల్లి మండలంలో 121 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి.

## నేటి నుంచి శ్రీ కురుమూర్తిలో ధనుర్మాస పూజలు

**చిన్నచింతకుంట,డిసెంబరు 16 ప్రభాతవార్త :** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో గల దేవరగట్టులోని కాంచన గుహలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో నేటి నుంచి ధనుర్మాస పూజలు ప్రారంభమవుతున్నాయని దేవస్థానం ఈవో మదనేశ్వర్ రెడ్డి, చైర్మన్ గోవర్ధన్ రెడ్డిలు తెలిపారు. 2026 జనవరి 14 వరకు ఈ పూజలు కొనసాగుతాయని వారు తెలిపారు. ఈనెల 30న వైకుంఠ ఏకాదశి (ఉత్తర ద్వార దర్శనం) ,2026 జనవరి 14న గోదాదేవి కళ్యాణం పూజలు కొనసాగుతాయని వారు తెలిపారు. గోదాదేవి కల్యాణంలో పాల్గొనే భక్తులు రూ.116 లు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని వారు సూచించారు.

# సర్పంచులు, వార్డు సభ్యుల భవితవ్యం తేలేది నేడే

- మూడో విడత జీపీ ఎన్నికల ఓటింగ్,కౌంటింగ్ నేడు
- 5 గురు సర్పంచులు,44 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవం
- భూత్పూర్ మండలంలో 14 సర్పంచులు, 130 మంది వార్డు సభ్యులకు ఎన్నికలు




**భూత్పూర్,డిసెంబర్ 16,ప్రభాతవార్త :** మూడు విడతలుగా నిర్వహించే జీపీల ఎన్నికల చివరి,మూడో విడత ఎన్నికలు భూత్పూర్ మండ లంలో నేడు జరుగనున్నాయి.మండలంలో మొత్తం 19గ్రామ పంచాయతీలకుగాను ఐదు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.ఈ జీపీలలో ఐదుగురు సర్పంచులతో పాటు 44మంది వార్డు సభ్యులు ఏకగ్రీవమయ్యారు.మిగిలిన 14 గ్రామ పంచాయతీలలో 14సర్పంచులు, 130వార్డు సభ్యుల ఎన్నిక కోసం బుధవారం మండలంలో ఓటింగ్‌జరుగనున్నాయి.అభ్యర్థుల భవితవ్యం ఇదే రోజు సాయంత్రానికల్లా తేట తెల్లంకానున్నాయి.14సర్పంచి పదవుల కోసం 67మంది, 130 వార్డు పదవుల కోసం 398మంది పోటీ పడుతున్నారు.ఓటింగ్ ఉదయం ఏడు గంటల నుంచి మధ్నాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది.ఇదేరోజు మధ్నాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్ ఆరంభించిసాయంత్రాని కల్లా ఫలితాలు వెల్లడిస్తారు.భూత్పూర్ మండలంలోని జీపీల వారీగా పంచాయతీల సర్పంచులు,వార్డు సభ్యులను పరిశీలిస్తే అన్నాసాగర్‌లో సర్పంచి పదవి కోసం నలుగురు(ఆల శ్రీకాంత్‌రెడ్డి,చటికారి నరేష్‌కుమార్,వంకరమోని చెన్నయ్య, కరెంట్ నర్సింహులు) పోటీ పడుతుండగా, పది వార్డు సభ్యులకు గాను ఒకరు మాల్దె భాగ్యశ్రీ(ఎనిమిదోవార్డు) ఏకగ్రీవంకాగా,మిగిలిన తొమ్మిది వార్డులలో ఒకటో వార్డులోముగ్గురు,రెండోవార్డులో ఇద్దరు,మూడో వార్డులో ముగ్గురు, నాల్గోవార్డు ఇద్దరు,ఐదోవార్డులో ఇద్దరు,ఆరో వార్డులో ఇద్దరు,ఏడో వార్డులో ముగ్గురు, తొమ్మిదోవార్డులో నలుగురు,పదో వార్డులో ఇద్దరు మొత్తం 23 మంది పోటీలో ఉన్నారు.ఏవీఆర్‌కాలనీ జీపీకి సర్పంచి తారునాయక్‌తో పాటు ఆరుగురు వార్డు సభ్యులు( పాత్లావత్ జ్యోతి,సభావత్ జైపాల్,పాత్లావత్ అంజమ్మ, ముడావత్ బాలు, రమావత్ శ్రీను,పాత్లావత్ లక్ష్మి)ఏకగ్రీవమయ్యారు,భట్టుపల్లి జీపీకి సర్పంచి లక్ష్మమ్మతో పాటు ఆరుగురు వార్డు సభ్యులు(పి రంగారెడ్డి,వేముల సునీత,కమ్మరి సావిత్రమ్మ, మణ్యంరెడ్డి,మనెమోని గంగాధర్,ఖనాపురం నాగరాజు)ఏకగ్రీవమయ్యారు,చౌలతండా జీపీకి సర్పంచి కొర్ర మణితో పాటు ఎనిమిది మంది వార్డు సభ్యులు(పాత్లావత్ తారుసింగ్,కొర్ర శాంతి,పాత్లావత్ మల్లేష్,పాత్లావత్ కేళిభాయ్,పాత్లావత్ చావులీ,విస్లావత్ లచ్చి,ఇస్లావత్ గోపాల్, రమావత్ సత్య) ఏకగ్రీవం అయ్యారు.వెల్కిచర్ల గ్రామ పంచాయతీ సర్పంచి పదవి కోసం ఐదుగురు(బొజ్జ పర్వతాలు,ఎ బాలస్వామి, పుట్ట పెద్ద అచ్చన్న,జమాల్‌పూర్ రమేష్,ఈర్ల పర్వతాలు)పోటీ పడుతుండగా, 12వార్డులకు ఒకటో వార్డులో నలుగురు,రెండో వార్డులో ఇద్దరు, మూడో వార్డులో ఆరుగురు,నాల్గోవార్డులో ఇద్దరు,ఐదోవార్డులో ముగ్గురు,ఆరోవార్డులో ఇద్దరు,ఏడోవార్డులో ఇద్దరు,ఎనిమిదో వార్డులోముగ్గురు , తొమ్మిదోవార్డులో ముగ్గురు,పదోవార్డులో ముగ్దురు,పదకొండోవార్డులో ఇద్దరు,పన్నెండోవార్డులో నలుగురు మొత్తం 37మంది వార్డుసభ్యుల పదవుల కోసం పోటీ పడుతున్నారు.హస్నాపూర్ జీపీకి సర్పంచి కోసం ఐదుగురు( జానంపేట నరేందర్‌రెడ్డి, వినోద్‌కుమార్,దాసరి శ్రీనివాస్‌రెడ్డి,విస్లావత్‌హన్మంత్ నాయక్,తాళ్లగడ్డ సంజీవరెడ్డి)లతో పాటు ఎనిమిది మంది వార్డు సభ్యులలో ఎనిమిదోవార్డు సభ్యురాలు ముడావత్ సునీతమ్మ ఏకగ్రీవం కాగా,మిగిలిన ఏడు వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.ఒకటోవార్డులో ముగ్గురు,రెండోవార్డులో ఇద్దరు, మూడో వార్డులో ఇద్దరు,నాల్గోవార్డులో ఇద్దరు,ఐదోవార్డులో ఇద్దరు,ఆరోవార్డులో ఇద్దరు,ఏడోవార్డులో ముగ్గురు మొత్తం 16మంది వార్డు పదవు ల కోసం పోటీ పడుతున్నారు.కప్పెట జీపీకి సర్పంచి పదవి కోసం ఎనమండుగురు(ఎస్ సత్యనారాయణ, కుర్వ శ్రీశైలం,జి మాసగౌడ్, తెలుగు నరహరి,బి రవీందర్,వడ్ల వేణుగోపాలచారి,పి తిరుపతయ్య,పేరూర్‌జగదేకర్)తో పాటు పదివార్డులకుగాను తొమ్మిదోవార్డుకు రాజమ్మ ఏకగ్రీవంకాగా,మిగిలిన తొమ్మిదివార్డులలో 27మంది పోటీలో ఉన్నారు.కరివెన గ్రామపంచాయతీ సర్పంచి పదవి కోసం తొమ్మిది మంది(శకుంతల,గోకరి మాధవి,మనెమోని వసంత,ఎం సుజాత,హనీఫా, భద్రమోని పద్మజ,ఇందిరమ్మ,కరివెన నాగజ్యోతి,బి నాగరాణి) పోటీ పడుతుండగా,12వార్డు పదవుల కోసం అత్యధికంగా37మంది పోటీలో ఉన్నారు .కొత్తమొల్గర జీపీకి సర్పంచి పదవి కోసం నలుగురు(మలిశెట్టి వెంకటేష్,కె నాగరాజు,ఎద్దుల వెంకట్రాములు,చిల్లా గాల్‌రెడ్డి)పోటీలో ఉండగా,పదివార్డులకుగాను మొత్తం 31మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు.కొత్తూరు గ్రామ పంచాయతీ సర్పంచి పదవి కోసం ఐదుగురు(పోలెమోని రమాదేవి,గొడుగు వసంతలక్ష్మి,గొడుగు గంగమ్మ,గొడుగు రాధ,శాగాపురం నాగరాణి)లతో పాటు ఎనిమిది వార్డుల పదవుల కోసం 16మంది పోటీలో ఉన్నారు.లంబడికుంట తండా జీపీకి సర్పంచి పదవి కోసం ఇద్దరు(మన్యా నాయక్,యు రాజు) పోటీ పడుతున్నారు.పంచాయతీలోనిఎనిమిది వార్డుసభ్యులు(సభావత్ హాస్లీ, కాట్రావత్ పద్మ,సభావత్ లక్ష్మణ్,కాట్రావత్ లలిత,సభావత్ మంగమ్మ,యు వెంకటేష్,యు పద్మ,శంకర్) ఏకగ్రీవమయ్యారు.మద్దిగట్ల గ్రామపంచాయతీ సర్పంచి పదవి కోసం నలుగురు(నత్తి సురేష్,కమలాపల్లి బాలయ్య,జి వెంకటేష్,తోటపల్లి హుస్సేనయ్య)తో పాటు 12వార్డు సభ్యులకుగాను ఎనిమిదోవార్డుకు కవిత ఏకగ్రీవ కాగా,మిగిలిన 11వార్డులకు 34మంది పోటీలో ఉన్నారు.పాతమొల్గర పంచాయతీ సర్పంచి పదవి కోసం ముగ్గురు (తిరుపయ్య,ఎర్ర కృష్ణయ్య,ఎర్ర పెద్ద బాల్‌నాగయ్య),ఎనిమిది వార్డులకుగాను 19మంది సభ్యులు పోటీ పడుతున్నారు.పెద్దతండా జీపీ సర్పంచికి ఉడిత్యావత్ సుశీల ఏకగ్రీవంగా ఎన్నికకాగా,ఎనిమిది వార్డు సభ్యులు(కాట్రావత్ వెంకటేష్, రాత్లావత్ చిట్టి,పాత్లావత్ లక్ష్మి,ఉడత్యావత్ శాంతి,ఉడత్యావత్ శంకర్, ఉడత్యావత్ సుగుణ,శాంతి,శంకర్ ఏకగ్రీవమయ్యారు.పోతులమడుగు జీపీకి సర్పంచి పదవి కోసం నలుగురు(మనెమోని సత్యనారాయణ,మద్దుల నారాయణ,గుద్దేటి గంగాధర్,గంగుల ఆనంద్‌రెడ్డి)జీపీలో ఉన్న పదివార్డులకు 26మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు.రావులపల్లి గ్రామపంచాయతీ సర్పంచి పదవికి ముగ్గురు(కంపిలి వెంకటేష్,చింతకాయల చెన్నయ్య,తొండ శ్రీశైలం)పోటీలో ఉండగా,ఎనిమిది వార్డులకుగాను 20మంది పోటీ పడుతున్నారు.శేర్పల్లి(హెచ్) జీపీకిగాను సర్పంచి పదవికి ఇద్దరు(రాచమోని చంద్రకళ,రాచమోని లక్ష్మి)పోటీ పడుతుండగా,ఎనిమిది వార్డులకుగాను రెండు వార్డులు(నాల్గోవార్డు-మొల్గర రఘు నందన్‌రెడ్డి,ఎనిమిదోవార్డు-మూష శిరీష) ఏకగ్రీవం కాగా,మిగిలిన ఆరు వార్డులలో 13మంది పోటీలో ఉన్నారు. తాటికొండ గ్రామ పంచాయతీ సర్పంచిగా తాటికొండ కల్పనారెడ్డి ఏకగ్రీవం కాగా,ఈ పంచాయతీకి 12 వార్డులకు గాను 35మంది అభ్యర్థులు పోటీపడు తున్నారు.తాటిపర్తి గ్రామ పంచాయతీ సర్పంచి పదవి కోసం నలుగురు(హబీబున్‌నిస్సా బేగం,వెంగళ వీణారాణి, తాటికొండ సునీత,గుండు మల్ల తిరుపతమ్మ) పోటీలో ఉండగా, పదివార్డులలో మూడోవార్డుకు మద్ద రాఘవేందర్,వంగూర్ యాదయ్యలు ఏకగ్రీవంగాఎన్నికకాగా, మిగిలిన ఎనిమిది వార్డులకుగాను 21మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.వీరందరి భవితవ్యం నేడు సాయంత్రానికల్లా తేలనుంచి.

## సేవ్ గచ్చుబావి అభివృద్ధికి 50 వేలు విరాళం

- ప్రముఖ వ్యాపార వేత్త తలసాని కిశాంక్‌రెడ్డి



సేవ్ గచ్చుబావి కార్యక్రమంలో పాల్గొన్న తలసాని కిశాంక్‌రెడ్డి

**కల్వకుర్తి, డిసెంబర్16 ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలో ఉన్న పురాతనమైన సుధీర్ఘ చరిత్ర కలిగిన గచ్చు బావి శిథిలావస్థకు చేరుకున్నది. గచ్చు బావికి పూర్వ వైభవం తీసుకొని రావడానికి స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు సేవ్ గచ్చుబావి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి మట్టి పుడికను తొలిగించే కార్యక్రమం చురుకుగా చేపట్టారు. కల్వకుర్తి మండలం మార్చాలా గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తలసాని కిశాంక్‌రెడ్డి సేవ్‌గచ్చుబావి అభివృద్ధితో పాటు శివాలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా మంగళవారం గచ్చు బావి వద్దకు చేరుకొని అక్కడ చేస్తున్న పనులను పరిశీలించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని భావించి రూ.50 వేల విరాళాన్ని సేవ్ గచ్చుబావి యువతకమిటీ సభ్యులకు అందజేశారు. విరాళం అందించిన తలసాని కిశాంక్‌రెడ్డికి సేవ్ గచ్చుబావి యువత కమిటీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవ్ గచ్చుబావి యువత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారందరూ గ్రామల అభివృద్ధికి పాటుపడాలి

◆ బిఆర్ఎస్ గద్వాల నియోజకవర్గ ఇంఛార్జ్ బాసు హనుమంతు నాయుడు



నూతన సర్పంచును సన్మానిస్తున్న బాసు హనుమంతు నాయుడు

**గద్వాల టౌన్ డిసెంబర్16, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారందరూ వారి వారి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని బి ఆర్ ఎస్ గద్వాల నియోజక వర్గ ఇంచార్జ్ బాసు హనుమంతునాయుడు అన్నారు. మంగళవారం గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో బాసు హనుమంతు నాయుడు స్వగృహం నందు గట్టు మండల సల్కాపురం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గ్రామ సర్పంచ్ గా బోయ తిమ్మప్ప, ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లను పూలమాల వేసి,శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగా కృషి చేయాలని, నూతన సర్పంచులకు సూచించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని,ఆ దిశగా నాయకులు,కార్యకర్తలకు దిశానిర్దేశం చేయాలని కోరారు.

## పీజీ ఎగ్జామ్ ఫీజు సర్క్యులర్ రద్దు చేయాలి : ఏబీవీపీ

**మహబూబ్‌నగర్ టౌన్,డిసెంబర్16,ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పాలమూరు యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో పీజీ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. రమేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ పాలమూరు యూనివర్సిటీ కార్యదర్శి రవితేజ మాట్లాడుతూ యూనివర్సిటీలో ఇప్పటివరకు పీజీ రెండవ సెమిస్టర్ ఫలితాలు పూర్తిగా వెలువడకపోవడం, అలాగే పీజీ మూడవ సెమిస్టర్ సిలబస్ ఇంకా పూర్తికాలేని పరిస్థితుల్లో ఎగ్జామ్ ఫీజు సర్క్యులర్ జారీ చేయడం అన్యాయమని స్పష్టం చేశారు. అలాగే, ఇటీవల యూనివర్సిటీలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ క్యాంప్, కాన్వకేషన్ డే, గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రభావం వలన తరగతులు సక్రమంగా జరగలేదని, దీనివల్ల సిలబస్ పూర్తి కాలేదని వివరించారు. ఇటువంటి పరిస్థితుల్లో విద్యార్థులపై ఎగ్జామ్ ఫీజు భారం మోపడం వల్ల మానసిక ఒత్తిడి పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున, యూనివర్సిటీ అధికారులు వెంటనే స్పందించి పీజీ మూడో సెమిస్టర్‌కు సంబంధించి జారీ చేసిన ఎగ్జామ్ ఫీజు సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని, సిలబస్ పూర్తయ్యాక, రెండో సెమిస్టర్ ఫలితాలు పూర్తిగా ప్రకటించిన అనంతరం మాత్రమే కొత్త షెడ్యూల్‌తో సర్క్యులర్ విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. కార్యక్రమంలో యూనివర్సిటీ జాయింట్ సెక్రటరీ భాను, ప్రశాంత్, అలాగే కార్యకర్తలు రవి కిషోర్, అఖిల్, అశోక్, కురుమూర్తి పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని, ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పారదర్శకమైన పాలన అందించాలని కోరారు. గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, అధికార యంత్రాంగంతో సమన్వయం సాధించి, సమిష్టి కృషితో గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. నూతన సర్పంచ్‌ల నాయకత్వంలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్ రెడ్డి, అత్యకుంట తాండా గ్రామ ఉప సర్పంచ్ కుమార్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి



పోలింగ్ సామాగ్రి పరిశీలిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్న కలెక్టర్

**గద్వాల టౌన్/ ఇటిక్యాల డిసెంబర్ 16, ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు వివిధ విధులు నిర్వహించే అధికారులు పోలింగ్,కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. మంగళవారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పదవ బెటాలియన్‌లో ఉన్న జడ్పీహెచ్ఎస్ ఆవరణలో గ్రామ పంచాయితీ మూడవవిడత ఎన్నికల సందర్భంగా ఎర్రవల్లి మండలానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారులు,ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్‌లిస్ట్‌లో సరిచూసుకోవాలని,ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుంద న్నారు. ఆయా గ్రామ పంచాయితీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రీసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. రిజర్వ్ కౌంటర్లో ఎంతమంది అధికారులు రిపోర్టు చేసారో పరిశీ లించి, అవసరమైన గ్రామ పంచాయితీలలో వారు విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్‌తో పాటు పోలింగ్‌కు అవసరమైన వివిధ ఫారాలను, కవర్లను, ఇతర సామాగ్రిని పరిశీలించారు. పలు గ్రామ పంచాయతీల ఓటర్ లిస్టును వార్డుల వారీగా పరిశీలించి తగు సూచనలు చేశారు.పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్‌తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరి స్తారన్నారు. పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకు న్న ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, ఇతర పోలింగ్ అధికారులకు ఇంకాఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి పరిష్కరించు కోవాలన్నారు. ప్రీసైడింగ్ అధికారులు, ఇతర సిబ్బంది సాయం త్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని బుధవారం ఉదయం ఏడుగంటల కు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులునుషిత,నరేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను గుర్తించడమే లక్ష్యం

◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి, డిసెంబరు16 ప్రభాతవార్త:** గ్రామీణ స్థాయిలోని ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడంతో పాటు, స్థానిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను గుర్తించడమే "ఇన్నోవేషన్ పంచాయితీ" కార్యక్రమం ముఖ్యలక్ష్యం అని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆధ్వర్యంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టిజిఐసి) నిర్వహిస్తున్న ఇన్నోవేషన్ పంచాయతీ" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ స్థాయిలోని ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడంతో పాటు, స్థానిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను గుర్తించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ. తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టిజిఐసి) ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని గ్రామీణ స్థాయి ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు డిసెంబర్ 20వ తేదీన ఉదయం 10గంటలకు ఇన్నోవేషన్ పంచాయతీ పేరుతో మహబూబ్‌నగర్ ఐటి టవర్‌లో కార్యక్రమాన్ని నిర్వహించనుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా స్టార్టప్స్, ఇన్నోవేటర్లు, యువ ఔత్సాహికులకు వినూత్న ఆవిష్కరణలకు అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఆవిష్కరణలకు ఆన్‌ది స్పాట్ వాలిడేషన్, మెంటార్‌షిప్, టెక్నికల్ సపోర్ట్ అందిస్తారని తెలిపారు.రాష్ట్రంలో స్టార్టప్ ఎకో సిస్టమ్‌ను బలోపేతం చేయడం, యువతలో ఆవిష్కరణాత్మక ఆలోచనలను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణను దేశంలోని ప్రముఖ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం టిఎస్ఐసి. తెలంగాణ. జిఓవి. ఇన్ మెయిల్ ఐడిని సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీజీఐసి ప్రోగ్రాం లీడ్ రమేష్‌గౌడ్,ఐడిసి మేనేజర్ శ్రీకాంత్, ఈడియం వెంకటేష్, డీఎస్ఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఎన్నికల సామగ్రితో పంచాయతీలకు తరలిన సిబ్బంది



పంచాయతీ ఎన్నికలకు వెళ్లే పిఒ, ఓపిఒలతో మాట్లాడుతున్న తహసీల్దారు వీరభద్రప్ప

**ఇటిక్యాల డిసెంబర్16, ప్రభాతవార్త:** ఉమ్మడి ఇటిక్యాల మండలంలో 26 పంచాయతీల కు సర్పంచ్ వార్డ్ మెంబర్లకు బుధవారం మూడవ విడత ఎన్నికలు నిర్వహిస్తుండగా ఇటిక్యాల. ఎర్రవల్లి. మండల కేంద్రాలలో గ్రామాలకు కేటాయించిన పి వోలు. ఓపిఓలు. రూట్ ఆఫీసర్లు వారికి కేటాయించిన ఎన్నికల బ్యాలెట్ పత్రాలు. ఇతర ఎన్నికల సామాగ్రితో మంగళవారం మధ్యాహ్నం వారికికేటాయించిన రూటులవారీగా స్కూల్ బస్సులు. వాహనాలలో ఎన్నికల సామాగ్రితో తరలి వెళ్లారు. ఇటిక్యాల మండలంలో 12 గ్రామపంచాయతీలు 87 వార్డులలో ఎన్నికల నిర్వహిస్తుండగా పిఒలు 112 మంది. ఓపిఒలు 140 మంది సిబ్బంది ఏర్పాటుచేసి మరికొంతమందిని అదనంగా నియమించారు. ఇటిక్యాల. ఎర్రవల్లి మండల కేంద్రాలలో పీవోలు. ఓపిఒ లకు మండల స్థానిక సంస్థల ఎన్నికల నోడల్ అధికారులు తాహ సిల్దార్లు వీరభద్రప్ప. నరేష్.జిల్లా మహిళా సంక్షేమ అధికారి సునంద ఎంపీడీవోలు మహమ్మద్‌హజార్ మొహియుద్దీన్. అబ్దుల్ సయ్యద్ ఖాన్. ఆధ్వర్యంలో ఎన్నికల సామాగ్రిని అందజేశారు. ఎర్రవల్లి మండలంలో 14 పంచాయతీలు.121 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా పివోలు 134. ఓపిఒలు 160 మంది. అదనంగా మరి కొంత మంది సిబ్బందిని నియమించారు. అంతేకాక ఎర్రవల్లి మండలంలో 4రూట్లు. ఇటిక్యాలమండలంలో 4రూట్లను ఏర్పాటు చేసి వారికి రూటు అధికారులను మరియు ప్రతి పంచాయతీకి పోలీసుబందోబస్తును నియమించారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ చేసే కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ నందిని. ఎంపీఓ సునీల్.. ఆర్ఐలు మనోహర్. మదన్ మోహన్. నరేష్. షంషీర్. ఆయాగ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు.ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది జిపిఒలు. పంచాయతీ వర్కర్స్ పాల్గొన్నారు.

## సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానించిన మాజీ జెడ్పీ ఛైర్మన్



**గద్వాల టౌన్ డిసెంబర్ 16, ప్రభాతవార్త:** మల్దకల్ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన ఉప్పరి చిట్టెమ్మ గోపాల్ ను గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, మాజీ జెడ్పీ ఛైర్మెన్ సరిత తిరుపతయ్య సన్మానించారు. మంగళవారం తనస్వగృహంలో సర్పంచ్ చిట్టెమ్మ ,ఉపసర్పంచ్ గద్దమీద సత్యమ్మాలతో పాటు వార్డు సభ్యులను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మల్దకల్ గ్రామాభివృద్ధికి తన వంతు సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల సిబ్బందికి అదనపు కలెక్టర్ సూచనలు



ఎన్నికల సిబ్బందికి సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్

**జడ్చర్ల, డిసెంబరు16 ప్రభాతవార్త:** జడ్చర్ల మండలంలో మూడవ విడతలో భాగంగా 45 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరుగుచున్నాయి ఎన్నికలు నిర్వహించనున్న సిబ్బందికి బిఆర్ఆర్ కళాశాల మైదానంలో పోలింగ్ సామాగ్రిని అందించడం జరిగింది. అలాగే జడ్చర్ల మండలాన్ని ఎనిమిది జోన్లుగా విభజించడం ప్రతి జోనుకు ఒక జోనల్ అధికారిని నియమించడం జరిగింది. వీరి ద్వారా స్టేజి అధికారులకు ప్రిసైడింగ్ అధికారులకు సమన్వయం చేస్తూ బస్సుల ద్వారా అన్ని పోలింగ్ సెంటర్లకు పోలింగ్ సిబ్బందిని, సామాగ్రిని చేరవేయడం జరిగింది. నేడు బుధవారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ మొదలుపెట్టే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పోలింగ్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ పూర్తి చేసి ఒంటి గంట తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్‌ను అనుమతించ బడదని అధికారులకు సూచించారు. రెండు గంటలకు లెక్కింపు ప్రక్రియను మొదలు పెట్టే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజే శారు. పొరపాట్లు జరగకుండా పోలింగ్‌కు ముందే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఏమైనా డౌట్లు ఉంటేపై అధికారులకు సమాచారం ఇచ్చి తెలుసుకోవాలని వారికి సూచించడం జరిగింది. మొదట వార్డు మెంబర్ల ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి చేసి తరువాత సర్పంచ్ ఓట్లను లెక్కింపు ప్రారంభించాలని సిబ్బందికి సూచించారు. అందరూ అధికారులు క్రింది స్థాయి సిబ్బంది ప్రశాంత వాతా వరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈవో ప్రవీణ్, డిసిఐపాల్, జడ్చర్ల తహసిల్దార్,ఎంపీడీవో, ఎంఈవోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన అదనపు కలెక్టర్

**మహబూబ్‌నగర్, డిసెంబరు 16 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ పట్టణంలో గల బాలసదనం అనాథ పిల్లల ఆశ్రమానికి అదనపు కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ మంగళవారం ఉదయం వెళ్లి వారితో కాసేపు ముచ్చటించి వారికి అందరికీ ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిళ్లు,కలర్ పెన్సిళ్లు,కంబాక్స్‌లు, నోట్ బుక్స్, పళ్ళు పంపిణీ చేయడం జరిగింది. మొత్తం22 మందికి పంపిణీ చేశారు. అక్కడ విద్యార్థినీలతో మాట్లాడుతూ మంచి మార్కులు సాధించాలని సూచించారు.అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి అమ్మాయితో సఖ్యతగా ఉండాలని వారి బాగోగులు చూసు కోవాలని ఏమైనా ఇబ్బందులు ఉన్న తనకు సమాచారం ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.

## నర్సింగ్ తండా సర్పంచ్‌కు సన్మానం



నూతన సర్పంచ్‌ను సన్మానిస్తున్న ఏఎంసి డైరెక్టర్ శ్రీను నాయక్

**రాజాపూర్, డిసెంబరు16 ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజాపూర్ మండలం నర్సింగ్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ పార్టీ తరపున బరిలో నిలిచి విజయం సాధించిన ఆర్.శ్రీను నాయక్, ఉప సర్పంచ్ ఆర్‌కె. యాదగిరిలతో పాటు వార్డు సభ్యులు ఆర్. శ్రీను నాయక్, నారు నాయక్, లచ్చిరాం నాయక్‌లను మంగళవారం ఎఎంసి డైరెక్టర్ శ్రీను నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీను నాయక్ మాట్లాడుతూ నూతనంగా విజయం సాధించిన సర్పంచ్ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, గ్రామ ప్రజలకు సేవ చేసి మంచి పేరు సంపాదించుకోవాలని అన్నారు.


## 19,20న ఇంటర్ యూనివర్సిటీ పోటీలు

**మహబూబ్‌నగర్, డిసెంబర్16,ప్రభాతవార్త:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ నిర్వహించే సౌత్‌జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొనేందుకు పాలమూరు యూనివర్సిటీకి సంబంధించిన టేబుల్ టెన్నిస్ పురుషుల ఎంపికలను 19న, షటిల్ బ్యాడ్మింటన్ పురుషుల ఎంపికలను 20న నిర్వహిస్తున్నట్లు పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వై శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలను యూనివర్సిటీ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ దగ్గర ఉంటాయని అందరు క్రీడాకారులు ఉదయం 9గంటలకు ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులందరూ తమ తమ కళాశాల నుంచి బోనఫైడ్ సర్టిఫికెట్ లీలీది సర్టిఫికెట్ ను సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ సంతకంతో కూడిన ఎలిజిబిలిటీ ఫామ్ తీసుకురావాలని లేనియెడల క్రీడల్లో పాల్గొనే అర్హత ఉండదని ఇందులో పాల్గొనే క్రీడాకారులు యొక్క వయసు 17 సంవత్సరాల నుండి 25 సంవత్సరాల మధ్య ఉండి పాలమూరుయూనివర్సిటీ పరిధిలో ఉన్న కళాశాలలో చదువుతున్నట్టు ఉండాలని, ఇందులో ఎంపికైన క్రీడాకారులు టేబుల్ టెన్నిస్ అమిత్ యూనివర్సిటీ తమిళనాడు లో జరుగు టోర్నమెంట్లో షటిల్ బాడ్మింట్ క్రీడాకారులు డీమ్డ్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్‌లో ఈనెల 25నుంచి 28వరకు జరుగు పోటీల్లో పాల్గొంటారు.ఈ యొక్క పోటీలకు ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ హాజరవుతున్నట్లు యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## న్యాయం చేయాలంటూ ధర్నా

మొదటి పేజీ తరువాయి భాగం..

కుటుంబానికి తగున్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం మృతుని భార్య మనీషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం వనపర్తి జిల్లా ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు .ఈ ధర్నాలో మాజీ ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు మనోహర్‌రెడ్డి, మన్యం గౌడ్, దేవేందర్ రెడ్డి, అశోక్ రెడ్డి, బోయరాజు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇస్తున్న ఎస్సై

## 212 పోలింగ్ కేంద్రాల్లో 1249 పోలీసులు

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా మరియు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు తలెత్తినపక్షంలో తక్షణమే నియంత్రణ చర్యలు చేపట్టి ఉన్నతాధికారులకు సమాచారంఅందించాలని సూచించారు. గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల బందోబస్తు నిమిత్తం మొత్తం 1249 మంది పోలీసు సిబ్బందిని నియమించినట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో 1 ఎస్పీ, 2 అదనపు ఎస్పీలు, 7డీఎస్పీలు, 29 ఇన్స్పెక్టర్లు, 66 సబ్ ఇన్స్పెక్టర్లు ఉండగా, మిగిలిన 1144 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొంటున్నారు. ఈ బందోబస్తు అడ్డకల్, బాలానగర్,భూత్పూర్, జడ్చర్ల, మూసాపేట, నవాబు పేట మండలాల్లో అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.మొత్తం 145 గ్రామాల్లో 212 పోలింగ్ కేంద్రాలు, 1254 పోలింగ్ స్టేషన్లు ఉండగా, 44 సమస్యాత్మక గ్రామాల్లో 52 పోలింగ్ కేంద్రాల్లో 394 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వివరించారు. భద్రతా చర్యల్లో భాగంగా 44 రూట్ మొబైల్స్, 16 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్ (ఎస్ఎస్టీ), 5 స్ట్రైకింగ్ ఫోర్సులు, 5 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు మోహరించినట్లు తెలిపారు.గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికలు పూర్తిగాశాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా జరిగేలా జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా వ్యవహరిస్తోందని జిల్లా ఎస్పీ డి. జానకి స్పష్టం చేశారు.

## చివరి దశ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించండి

మొదటి పేజీ తరువాయి భాగం..

సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని, ఎన్నికల సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేసారు. బ్యాలెట్ పత్రాలు జాగ్రత్తగా చెకేసి ప్యాక్ చేయాలని తెలిపారు.విద్యుత్ అంతరాయం లేకుండా 24గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ కేంద్రం చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను మరోసారి నిర్ధారణ చేసుకోవాలన్నారు. సిబ్బంది రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, వారికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కల్పించాలని, పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే తెలియజేయాలని, త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వీల్చైర్ దారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.పోలింగ్ సిబ్బంది అందరూ ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, విధులకు హాజరై ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలవిధుల్లో పాల్గొనేప్రతి ఒక్కరుసమన్వయంతో పనిచేస్తేనే స్వేచ్ఛాయుత, న్యాయమైన ఎన్నికలు సాధ్యమవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు.

## పట్టణ పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి మున్సిపల్ సిబ్బంది విధులు నిర్వహించాలి

**మక్తల్ టౌన్, డిసెంబరు 16 ప్రభాతవార్త:** మక్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్గా ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ విధులు స్వీకరించిన అనంతరం మంగళవారం ఉదయం మఖ్తల్ పట్టణం 10వ వార్డు అంబేద్కర్ నగర్ ప్రాంతంలో పర్యటించి పారిశుధ్య పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కాలువల శుభ్రపరిచే పనులు, చెత్త సేకరణ, రోడ్ల పరిశుభ్రత తదితర పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి, పనులు మరింత వేగవంతంగా,నాణ్యతతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశాలుజారీ చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యంకలగకుండా నిరంతరం పారిశుద్ధ్యనిర్వహణ కొనసాగించాలని సూచించారు. స్థానిక ప్రజలతో మాట్లాడిన ఆయన, పరిశుభ్రమైన పరిసరాల కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

**ఉప్పునుంతల, డిసెంబరు 16 ప్రభాతవార్త:** మండలంలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు బుధవారం నిర్వహించనున్నారు. అందుకోసం అధికారులు ఏర్పాట్లకు సిద్ధం చేశారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనుంది. పోలింగ్ అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమై సాయంత్రం కల్లా ఫలితాలు వెల్లడిస్తారు. మంగళవారం సాయంత్రం ఎన్నికల అధికారులకు సామాగ్రిని అందజేశారు. అధికారులు ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశారు. డిస్ట్రిబ్యూటర్ సెంటర్ లో అధికారులు పోలింగ్ కేంద్రాల వారిగా విడి విడిగా ఎన్నికల సామాగ్రిపంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ ఫలితాలు వెలువడేంత వరకు అధికారులు శాంతియుత వాతావరణంలో కొనసాగేలా పారదర్శకంగా నిర్వహించాలని సహయ జిల్లా ఎన్నికల అధికారి ఎంపిడిఓ వరుణ్ తేజ, మండల ప్రత్యేక అధికారి నాగేందర్,తహసీల్దార్ అద్దంకి సునీత, ఎన్నికల ఇంఛార్జి మోహన్ లాల్, మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు,మాస్టర్ ట్రైనర్ ఆజ్మతుల్లా సూచించారు.

**ఎన్నికలకు పటిష్ట బందోబస్తు :** నేడు బుధవారం మండలంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికలకు పోలీసుఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఎస్సై వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలోపోలీస్‌పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రేమ, క్షమ, సేవలే యేసుక్రీస్తు సందేశం

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 16 ప్రభాతవార్త:** ముందస్తు క్రిస్మస్ వేడుకలలో భాగంగా మహబూబ్‌నగర్ నగరంలోని ఎంబీసీ చర్చిలో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన క్రైస్తవ సోదర, సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, గతంలో ఎంబీసీ విద్యాసంస్థలు మహబూబ్‌నగర్‌లో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేశాయని గుర్తు చేశారు. వీటిపూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి ఆయన తనవంతు ప్రయత్నాలు చేస్తానని స్పష్టం చేశారు. అదనంగా కల్వరి కొండను ప్రత్యేక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటూ, నిధులను ముఖ్యమంత్రితో సమన్వయం చేసి తీసుకురావడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.యేసుక్రీస్తు ఈ లోకానికి ప్రేమ, క్షమ, త్యాగం, సేవ అనే అమూల్యమైన విలువలను బోధించారని ఎమ్మెల్యే తెలిపారు. మానవత్వం, సోదరభావం, ఐక్యతను ప్రతీ ఒక్కరు తమ దైనందిన జీవితంలో ఆచరిస్తే సమాజంలో శాంతి, సామరస్య వాతావరణం మరింత బలపడుతుందని ఆయన అన్నారు. మతానికి సరిహద్దులు లేకుండా, ప్రేమనే పరమ ధర్మంగా భావించాలన్నదే యేసుక్రీస్తు సందేశమని ఆయన గుర్తు చేశారు.గత రెండు సంవత్సరాలుగా మహబూబ్‌నగర్ నగరం, నియోజకవర్గం అంతటా ప్రశాంత వాతావరణం నెలకొని, అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, సోదరభావంతో జీవిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ పరంగా ఎలాంటి నిర్బంధాలు లేకుండా, ప్రతి ఒక్కరు తమ మత విశ్వా సాలకు అనుగుణంగా పండుగలను స్వేచ్ఛగా జరుపుకునే వాతావరణం కల్పించబడిందని స్పష్టం చేశారు.ఇదే నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. రానున్న క్రిస్మస్ పండుగను ప్రతి కుటుంబం ఆనందంగా, ఆత్మీయతతో, పేదలకు సేవా భావంతో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.పండుగలు కేవలంవేడుకలకు పరిమితం కాకుండా, సమాజంలోని వెనుకబడిన వర్గాలకు సహాయం, అవసరమైన వారికి అండగా నిలవడానికి మార్గదర్శకంగా ఉండాలని ఆయన కోరారు. క్రిస్మస్ వేడుకల్లో డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు సిజే బెనహార్, డా. సామ్యేల్, రెవ. వరప్రసాద్, డేవిడ్, జాకబ్, ప్రవీణ్ కుమార్, చిన్న రాజు, యేసు తదితరులు పాల్గొన్నారు.



రెవ.వరప్రసాద్‌కు కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

# కౌంటింగ్ కేంద్రాల్లో కౌంటింగ్ ప్రక్రియ వీడియో గ్రఫి

- వీడియో గ్రఫీ, వెబ్ కెమెరాల ద్వారా కౌంటింగ్ ప్రక్రియ రికార్డింగ్
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి
- మూడో విడత పంచాయతీ ఎన్నికలపై ఎంపిడిఓలు, ఎంపిఓలు, తహశీల్దార్‌లు,ఎంఈఓలతో జోనల్ అధికారులు, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో వెబెక్స్ నిర్వహణ



వెబెక్స్ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని, జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు 16 ప్రభాతవార్త :** నేడు జరిగే గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను వీడియో గ్రఫి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ లోని వి.సి.కాన్ఫరెన్స్ హాల్ నుండి సాధారణ ఎన్నికల పరిశీలకురాలు కాత్యాయని దేవితో కలిసి మూడవ విడత ఎన్నికలు జరుగనున్న బాలానగర్ ,జడ్చర్ల,మూసాపేట,భూత్పూర్, అడ్డాకల్ మండలాలమండల పరిషత్ అభివృద్ధి అధికారులు (ఎంపిడిఓ), తహశీల్దార్ లు,ఎంఈఓలు,ఎంపిఓలు,స్టేజ్ 2రిటర్నింగ్ అధికారులు జోనల్ అధికారులు,మండల ప్రత్యేకఅధికారుతో వెబెక్స్ నిర్వహించి సమీక్షించారు. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు పోలింగ్,కౌంటింగ్ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నేడు జరగనున్న పోలింగ్, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఎలాంటి సమస్యలు లేకుండా, పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మొదటి, రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా విజయవంతంగా ముగిసినట్లు,ఇదే విధంగా మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా పూర్తి చేయాలంటే సమగ్ర ప్రణాళిక ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఎంపీడీవోలు, రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని అభ్యర్థుల ఎన్నికల గుర్తులను పోలింగ్ కేంద్రాల గోడలపై ప్రదర్శించాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ నంబర్లతో సహా ప్రాంతాన్ని స్పష్టంగా గుర్తించాలన్నారు. బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాల లొకేషన్ గురించి (బీఎల్‌వోలు) ఓటర్లకు సరైన మార్గనిర్దేశం చేయాలని ఆదేశించారు. పోలింగ్ ఉదయం 7.00 గంటలకు ప్రారంభించి మధ్యాహ్నం1.00 గంటలకు ముగించాలని,సమయం ముగిసిన తర్వాత ఎవరినీ పోలింగ్‌కు అనుమతించకూడదని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్న ఓటర్లను అనుమతించాలని ఆమె అన్నారు. పోలింగ్ శాతాన్ని ప్రతి రెండు గంటలకు ఒకసారి ఉదయం 9.00, 11.00 గంటలకు, మధ్యాహ్నం 1.00 గంటలకు ప్రకటించాలని, టి-పోల్ సాఫ్ట్‌వేర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు అనంతరం బ్యాలెట్ బాక్సులను నిబంధనల ప్రకారం సక్రమంగా సీల్ చేయాలనితెలిపారు. స్టేజ్-2 రిటర్నింగ్ అధికారులకు (ఆర్ఓలు) కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో ఆలస్యం జరగకుండా ఎంపీడీవోలు, జోనల్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం కొనసాగించాలని ఆదేశించారు. పంపిణీ కేంద్రాల్లో ఎంపీడీవోలు, ఆర్ఓలు కలిసి ప్రిసైడింగ్ అధికారులకు (పిఓలు) అవసరమైన ఎన్నికల సామగ్రి పూర్తిగా అందిందో లేదోతనిఖీ చేయాలని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి కనీసం రెండుఇంక్‌ప్యాడ్లు తప్పనిసరిగా అందజేయాలని,సరైన సీరియల్ నంబర్లతో అన్ని ఎన్నికల ఫారమ్‌లు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే వెంటనేసంబంధిత జోనల్ అధికారులకు తెలియజే యాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు ఏర్పాట్లపై మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా వేగంగా, తప్పులులేకుండా కౌంటిం గ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 2.00 గంటలకు ఖచ్చితంగా ప్రారంభంకావాలని,కౌంటింగ్‌కేంద్రాల వద్ద గుమికూడే పరిస్థితి లేకుండా పోలీసుపర్యవేక్షణ ఉండాలని తెలిపారు. పోలింగ్‌కౌంటింగ్ కేంద్రాల వద్ద తదుపరి ఉదయం వరకు సెక్షన్ 163 అమలు చేయాలని ఆదేశించారు.కౌంటింగ్ కోసం పెద్దహాళ్లు లేదా విశాల గదులు ఎంపిక చేయాలని, వేగవంతమైన లెక్కింపుకు కనీసం 4నుంచి7 కౌంటింగ్ టేబుళ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు.కౌంటింగ్ కేంద్రాల్లో తగిన వెలుతురు, గాలి ప్రసరణ ఉండాలని, టేబుళ్ల మధ్య సరైన దూరం పాటిస్తూ రద్దీ నివా రించాలని ఆదేశించారు. కౌంటింగ్ హాల్లో ఏజెంట్లు గుమికూడకుండా చూడా లని,అవసరమైతేఅన్ని పిఓలు,ఓపిఓల సహాయాన్ని తీసుకోవాలని తెలిపారు.కౌంటింగ్ ప్రక్రియ మొత్తం తప్పనిసరిగా వీడియోగ్రఫీ చేయాలని స్పష్టంచేశారు.సమయపాలనపై ప్రత్యేకదృష్టి సారిస్తూ, వార్డు సభ్యుల ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 3.30 గంటలలోపు, సర్పంచ్ లెక్కింపు 4.30 గంటలలోపు, ఉపసర్పంచ్ (డిప్యూటీ సర్పంచ్)ఎన్నిక 6.30 గంటల లోపు పూర్తిచేయాలని, సాయంత్రం నాటికి మొత్తం ఎన్నికల ప్రక్రియ ముగించాలని ఆదేశించారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు చేసి, అనం తరం సాధారణ బ్యాలెట్ పేపర్ల లెక్కింపును ప్రారంభించాలని, పోస్టల్ బ్యాలెట్లను సాధారణ బ్యాలెట్ పేపర్లతో కలపరాదని తెలిపారు. ఎన్నికల పరిశీలకుని అనుమతి లభించిన తరువాత మాత్రమే విజేతల ప్రకటన జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అభ్యర్థులకు ఏవైనా అనుమానాలు ఉంటే,రాతపూర్వకంగా అభ్యర్థించినపుడు మాత్రమే రీకౌంటింగ్‌కు అను మతించాలని, రీకౌంటింగ్‌పై ఆర్ఓ తీసుకునే నిర్ణయమే తుది నిర్ణయమని తెలిపారు. వార్డు సభ్యులు, సర్పంచ్ ఎన్నికల కౌంటింగ్ పూర్తైన అనంతరం ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించాలని,ఆ ప్రక్రియకు సంబంధించిన నిమిషాలను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎన్నికలు పూర్తైన తరువాత ఎన్నికల సామగ్రిని సక్రమంగాప్యాకింగ్ చేసి, అభ్యర్థుల ఏజెంట్ల సంతకాలతో ముద్ర వేయాలని పిఓలు, పిఓలకు సూచించారు. వెబ్‌కాస్టింగ్ సౌకర్యం లేని గ్రామ పంచాయతీలలో కౌంటింగ్ ఉప సర్పంచ్ ఎన్నికల ప్రక్రియను పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా వీడియోగ్రఫీ చేయాలని తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు కాత్యా యనీ దేవి మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, గుమికూడే పరిస్థితి మరియుమొబైల్ ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని సూచించారు. ప్రతివార్డు ఫలితాన్ని కౌంటింగ్‌పూర్తైన వెంటనే ప్రకటించాలని ఆదేశించారు. ఓట్ల లెక్కింపు సమయంలో బ్యాలెట్ పేపర్లను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ) కూడా సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధు సూదన్ నాయక్,జడ్‌పి సిఈఓ,ఇంచార్జి డిపిఓ వెంకట రెడ్డి, డిఈఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓట్లు వేసుకోవచ్చు

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**పెబ్బేర్, డిసెంబరు16 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడవ విడత ఎన్నికలు నిర్వహించనున్న 5 మండలాల్లో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణములో సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని,ప్రజలు తమ అమూల్యమైన ఓటును తమకు నచ్చిన అభ్యర్థికి వేసుకోవాలని జిల్లాఎన్నికల అథారిటీ,జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు బ్యాలెట్ బాక్సులతో తరలి వెళ్లిన పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మంగళవారం పెబ్బేరు మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ ప్రక్రియను పరిశీలించారు. మూడవ విడతలో పెబ్బేరు మండలంలో 17 సర్పంచి, 141 వార్డు మెంబర్లు,శ్రీరంగాపూర్ మండలంలో 8 సర్పంచి,77వార్డు మెంబర్లు ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు జరిగే పోలింగ్‌లో ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు ను నిర్భయంగా తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు.


పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పర్యవేక్షిస్తున్న కలెక్టర్

ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టి పోలీస్ భద్రత కల్పించడం జరిగిందని, ఫ్లయింగ్ స్క్వాడ్ నిరంతర నిఘా పెడుతూ ఎక్కడైనా ఎన్నికలనిబంధనలు ఉల్లంఘించినా లేదాఓటర్లను ప్రలోభాలకు గురి చేసిన లేదా భయభ్రాంతులకు గురి చేసిన వెంటనే కఠినమైన చర్యలు తీసు కునే విధంగా ఎన్నికల అథారిటీ పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.తుది విడతపోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు 968 ప్రిసైడింగ్ అధికారులు, 1271 ఓ.పి.ఓలు వెరసి 2239 మంది పోలింగ్ సిబ్బంది మంగళవారం మెటీరియల్ తీసుకొని ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్ళారు.ఎన్నికల సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, పెబ్బేర్ మండలంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ వీపనగండ్ల మండలంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, మండలంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పర్యవేక్షించారు.తహసీల్దార్లు,ఎంపీఓలు తదితరులు పర్యవేక్షించారు.


పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది

# ప్రతిభకు సమాన అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి


ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

**మహబూబ్‌నగర్, డిసెంబరు16 ప్రభాతవార్త:** ఇన్నోవేషన్ పంచాయత్ రాష్ట్రంలోని ప్రతిభ ఉన్న యువత, ఆవిష్కర్తలు,స్టార్టప్‌లకు సమాన అవకాశాలు అందిస్తుందని,అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం ఐడీఓసీ కలెక్టర్ ఛాంబర్ నందు ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమం పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ,తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) తెలంగాణలోని ఆవిష్కర్తలను,యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ఇన్నోవేషన్ పంచాయత్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమం డిసెంబర్ 20,2025 శుక్రవారం ఉదయం 10గంటలకు మహబూబ్‌నగర్ ఐటీ టవర్‌లో నిర్వహించబడనుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిభకు సమాన అవకాశాలు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని,ఆ దిశగా ఇన్నోవేషన్ పంచాయత్ ఒక ప్రభావవంతమైన వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఆవిష్కరణలపై నిపుణుల నుంచి ప్రత్యక్ష సలహాలు పొందవచ్చని తెలిపారు. ఆలోచన ధృవీకరణ, నమూనా రూపకల్పన,వ్యాపార విస్తరణలో మార్గదర్శకత్వం అందించడంతో పాటు ప్రభుత్వ స్టార్టప్ పథకాలు, ఇంక్యుబేషన్ సహాయం వంటి అవకాశాల గురించి స్పష్టమైన సమాచారం కూడా లభిస్తుందని తెలిపారు. హెచ్‌టిటిపిఎస్//ఫార్మ్స్/ జిఎల్ఇ/ఎవి75 ఎక్స్ ఎస్4యుయుజిఆర్ఎన్‌కెఎల్‌పిఎక్స్8 ఫార్మ్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు.యువ పారిశ్రామికవేత్తలు ఈఅవకాశంసద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

## అయ్యప్ప పడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

**వనపర్తి, డిసెంబరు16 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణ కేంద్రంలో మంగళవారం రోజువనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి శారదా రెడ్డి దంపతుల సహకారం తో ఈలేందర్ గౌడ్ నారికేళం అయ్యప్ప స్వామి ఎమ్మెల్యే నివాసంలో శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప 18వ మహా పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి శారదా రెడ్డి దంపతులు వారి కుమారుడు నవనీత్ రెడ్డి పాల్గొని అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి వనపర్తి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. అయ్యప్పస్వాములు అయ్యప్ప స్వామి మాలవేసి నిష్టగా 40 రోజులు ఉపవాసంతో అయ్యప్ప స్వామిని కొలు స్తూ కఠిన దీక్షతో మండల కాలం నిష్టగా అయ్యప్ప స్వామికి మండలం కాలం నిత్యం పూజలు నిర్వహిస్తూ స్వాములు వారు కోరుకునే కోరికలను నెరవేరాలని అయ్యప్ప స్వామి మాల ధరించి అయ్యప్ప స్వామిని వేడు కుంటారు.


మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దంపతులు

తూడి మేఘారెడ్డి శారదా రెడ్డి దంపతులు అయ్యప్ప స్వాము లకు కన్నె స్వాములను,గురుస్వాములను అయ్యప్పస్వామి కండు వాలతో సన్మానించారు.అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో గురు స్వాములు, అయ్యప్ప స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు, మహిళలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పెద్దమనసు

- సావిత్రిబాయి పూలే జయంతికి ఉత్సవాలకు యేడాది ఎమ్మెల్యే పెన్షన్ విరాళం
- సావిత్రిబాయి పూలే ఫౌండేషన్‌కి అందజేసిన డా.సి లక్ష్మారెడ్డి


విరాళం అందజేస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, డిసెంబర్ 16,ప్రభాతవార్త:** సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ మినగ గోపి, సీఈవో పరమేశ్వరి సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా వంద మంది ఉత్తమ ఉపాధ్యాయులకు,95 మంది సంఘ సేవకులకు,134 బీసీ కులాల సంఘ అధ్యక్షులకు సన్మానం చేసి సావిత్రిబాయి పూలే విగ్రహాలను అందజేస్తామని సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ గోపి, సిఈవో పరమేశ్వరి తెలిపారు. సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే 195వ జయంతి కార్యక్రమానికి మాజీ మంత్రి డా.సి.లక్ష్మారెడ్డి తన వంతుగా ఆరు లక్షల రూపాయలు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ సమసమాజ స్థాపనకు కృషి చేసిన మహనీయురాలి జయంతి సందర్భంగా నిర్వహించే గొప్ప కార్యక్రమంలో భాగస్వామ్యం అవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్త్రీ విద్య కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. విద్యతోనే మహిళలకు గౌరవం లభిస్తుందని నమ్మిన వ్యక్తన్నారు. సమసమాజ స్థాపన కోసం అనునిత్యం ప్రజలను చైతన్యం చేసి..భర్త జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడుస్తూ సామాజిక సేవలో కొనసాగారని తెలిపారు.

## విధుల పట్ల నిరక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టర్ విజయేంద్ర బోయి

**జడ్చర్ల, డిసెంబరు16 ప్రభాతవార్త:** ఎన్నికల విధుల పట్ల అధికారులు సిబ్బంది నిరక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మహబూబ్‌నగర్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ విజయేంద్రబోయి హెచ్చరించారు. గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలు నిర్వహించనున్న జడ్చర్ల మండల కేంద్రంలో బిఆంఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించి పోలింగ్ సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్‌తో పాటుఎస్పీ.డి.జానకి,అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి టైటస్ పాల్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

### మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో, డిసెంబరు16 ప్రభాత వార్త:** ప్రొఫెషనల్ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో స్వర్గీయ అఫ్రోజ్ ఖాన్, స్వర్గీయ ఖాదర్, స్వర్గీయ అంజాద్ ఖాన్, స్వర్గీయ సయ్యద్ ముస్తాక్ (లడ్డు), స్వర్గీయ వెంకట్, స్వర్గీయ ఎస్.వి. గోపాల్ స్మారకార్థం నిర్వహిస్తున్న అంతర్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఈ నెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు ప్రభుత్వ బాలురజూనియర్ కళాశాల మైదానంలో జరగనుంది.ఈ టోర్నమెంట్‌కు సంబంధించిన గోడ పత్రికను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించి, నిర్వాహకులకు,పాల్గొననున్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు విశేషప్రాధాన్యత ఇస్తూ, క్రీడాకారులను ప్రోత్సహించే దిశగా పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన యువ క్రీడాకారులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్‌సీనియర్ నాయకులు మారేపల్లి సురేందర్‌రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులుమైత్రి యాదయ్య, ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నర్సింహ,పట్టణ అధ్యక్షులు అంజి యాదవ్, కార్యదర్శి రవికుమార్, బాలచందర్, గోపి,నర్సప్ప, రాఘవులు, మల్లేష్,రాజేష్, ఇమ్రాన్, అయూబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గెలిచిన సర్పంచులను సన్మానించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, డిసెంబరు16 ప్రభాతవార్త:** మొదటి, రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన వారిని ఎమ్మెల్యే మెగా రెడ్డి సన్మా నించి అభినందించారు. మంగళవారం తిరుమల హిల్స్‌లోని తన నివాసంలో రెండు విడతల్లో గెలుపొందిన సవాయిగూడెం, మెంటేపల్లి, కాశీంనగర్,చిమనగుంట పల్లి,తూర్పు తాండ,పెద్దతాండ, నాచహళ్లి, దత్తాయపల్లి, పెద్దగూడెం తండా,పామిరెడ్డిపల్లిల సర్పంచులను ,ఉప సర్పంచులను, వార్డ్ మెంబర్లను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.